VISION BHARATH REPORTER
విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY
విలేఖరులు కావలెను
గత నాలుగు సంవత్సరాల నుండి వెలువడుతున్న "విభారె" తెలుగు దిన పత్రికకు కర్నూలు జిల్లాలోని అన్ని మండలాల వారీగా
అనుభవజ్ఞులైన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు వెంటనే సంప్రదించగలరు.
ఆవుల విజయభాస్కర్ రెడ్డి
ఎడిటర్ అండ్ పబ్లిషర్,
MOBILE:
9494498787,9440232308.

# విభారె
## తెలుగు దినపత్రిక
## VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి శుక్రవారం 12-07-2024 సంపుటి : 06 సంచిక : 296 పేజీలు : 8 వెల : రూ 3-00

# టెండర్లు పిలిచి త్వరలోనే పోలవరం ఎడమ కాల్వ పనులు ప్రారంభం




రూ.800 కోట్లతో మొదటి దశ పనులు చేపట్టి 2.20 లక్షల ఎకరాలకు సాగునీరు
కృష్ణా-గోదావరి-పెన్నా-వంశధార నదులను అనుసంధానం చేస్తే రాష్ట్రంలో కరవు ఉండదు
భగవంతుడు ఇచ్చిన శక్తితో మీ రుణం తీర్చుకుంటా
గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని విధాలా దివాలా తీయించింది
అసమర్థతో మూడు షుగర్ ఫ్యాక్టరీలు మూత...
రైతులకు న్యాయం చేస్తాం
అధికారులు కార్పెట్ కల్చర్ మానుకోవాలి
-ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

అనకాపల్లి,ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ఉత్తరాంధ్రలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించవచ్చని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. సుజల స్రవంతిని పూర్తి చేస్తే ఉత్తరాంధ్ర ప్రాంతమంతా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనకాపల్లి జిల్లాలో 2.80 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడంతో పాటు తాగునీటి సమస్య పరిష్కారం అవుతుంది. సుజల స్రవంతి పనుల్లో టీడీపీ హయాంలో చేసిన పనులు తప్ప గత ప్రభుత్వంలో ఒక్క ముందడుగు పడలేదన్నారు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని, ఒక్క ఇంచు కూడా పని ముందుకు కదల్లేదన్నారు. ఐదేళ్లలో ఎక్కడైనా తట్ట మట్టి వేశారా? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక తొలిసారి ఉత్తరాంధ్రలో చంద్రబాబు నాయుడు పర్యటించారు. అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గం దార్లపూడి వద్ద గురువారం పోలవరం ఎడమ కాల్వను పరిశీలించారు. అంతకుముందు కాల్వ పనులపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పర్యటనకు వచ్చిన సీఎంకు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు, జిల్లా ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి ప్రసంగించారు.'ఓట్లు వేసి గెలిపించిన వారి రుణం తీర్చుకోవాల్సిన బాధ్యత మాపై ఉంది. రాష్ట్రంలో ఉభయ గోదావరి జిల్లాల తర్వాత ఎక్కువ ఆదరించిన ప్రాంతం ఉత్తరాంధ్ర. కూటమి అభ్యర్థులను మంచి మెజారిటీతో గెలిపించారు. మీ రుణం తీర్చుకోవడానికే ఇక్కడికి వచ్చా. భగవంతుడు నాకు ఇచ్చిన శక్తినంతా ఉపయోగించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి మీ రుణం తీర్చుకుంటా. టీడీపీ-జనసేన-బీజేపీ కలిసి కూటమిగా వచ్చాయి. అరాచకాలు చేసిన వ్యక్తిని, తప్పులు చేసిన వ్యక్తిని ప్రజాకోర్టులో శిక్షించారు. రాజకీయాల్లో విర్రవీగితే సరిచేసే శక్తి ప్రజలకే ఉంది. ప్రజలు గెలవాలి..రాష్ట్రం నిలబడాలని ఎన్నికల ముందు ప్రచారం చేశాం. ఇప్పుడు ప్రజలు గెలిచారు..రాష్ట్రాన్ని నిలబెట్టడానికి మేము కష్టపడతాం. ఇప్పటికే పోలవరం, అమరావతి, విద్యుత్ రంగంపై శ్వేతపత్రం విడుదల చేశాం. పోలవరంను 72 శాతం నేను పూర్తి చేశాను. ఒక దుర్మార్గుడు వచ్చి డయాఫ్రం వాల్ ను గోదావరిలో కలిపేశారు. కాఫర్ డ్యామ్ లు డ్యామేజ్ అయ్యాయి. 2021 జూన్ కు నీళ్లు రావాల్సి ఉండగా నిర్వీర్యం చేశారు. పోలవరం రాష్ట్రానికి వరం. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పూర్తి చేసి పోలవరం ద్వారా గోదావరి నీళ్లు తీసుకొస్తే ప్రతి ఎకరాకు నీరు అందించొచ్చు.. కరువు అనే సమస్య ఉండదు. గత ప్రభుత్వ నిర్వాకంతో పోలవరం పూర్తవ్వడానికి ఆలస్యం అవుతోంది. అందువల్ల పురుషోత్త పట్నం, పుష్కర్ లిఫ్ట్ ద్వారా 2,500 క్యూసెక్కుల నీటిని ఈ ప్రాంతానికి తీసుకురావొచ్చు. అండర్ పాస్ లకు కూడా టెండర్లు పిలిచి త్వరితగతిన పూర్తి చేస్తాం.' అని సీఎం తెలిపారు.'ఉత్తరాంధ్ర సుజల స్రవంతిలో కుడి కాలువ 214 కి.మీ పూర్తి కావాల్సి ఉంది. మొదటి విడతగా కాలువను 93 కి.మీ పూర్తి చేయడానికి రూ.800 కోట్లు ఖర్చు అవుతుంది. దీంతో లక్ష ఎకరాలకు అనకాపల్లి పరిధిలో నీరందించవచ్చు. ఇప్పుడే టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తాం. యాక్షన్ ప్లాన్ తయారు చేశాక మరింత వేగవంతంగా పనులు పూర్తి చేస్తాం. ఉమ్మడి తూర్పు గోదావరి, విశాఖ జిల్లాల్లో 4 లక్షల ఎకరాలకు పోలవరం కుడి కాల్వ ద్వారా సాగునీరు అందించవచ్చు. 23 టీఎంసీల నీళ్లతో అనకాపల్లి జిల్లాలో ఇంటింటికీ కుళాయిల ద్వారా నీరందించవచ్చు. రూ.800 కోట్లు ఖర్చు చేసి 93వ కి.మీ వరకు 2.20 లక్షల ఎకరాలకు నీరందించేందుకు మొదటి విడతలో పనులు పూర్తి చేస్తాం. ఈ ఉత్తరాంధ్ర సుజల స్రవంతి వంశధార నది దాకా వెళ్తుంది. వంశధార-గోదావరి-కృష్ణా-పెన్నా నదులు అనుసంధానం చేసి రాష్ట్రంలో కరువు లేకుండా చేస్తాం." అని సీఎం స్పష్టం చేశారు"ఈ ప్రాంతంలోని షుగర్ ఫ్యాకర్టీ రైతులకు కూడా హామీ ఇస్తున్నా.. గత అసమర్థ ప్రభుత్వం కారణంగా 3 షుగర్ ఫ్యాక్టరీలు పడకేశాయి. ఇక్కడి రైతులకు కూడా న్యాయం జరగాలి.. వారి భాగస్వామ్యం తోనే ఫ్యాక్టరీలు నడవాలి. రైతులకు న్యాయం చేస్తాం. శాశ్వతంగా సమస్యను పరిష్కరిస్తాం. నేను కష్టపడతాను.. సంపద సృష్టించి ఆదాయం పెంచి పేదలకు పంచుతాం. మీకు వెసులుబాటు ఇవ్వాల్సిన బాధ్యత ఎన్డీయే ప్రభుత్వంపై ఉంది. దేశంలో ఎక్కడా ఇవ్వని విజయాన్ని ఏపీ ప్రజలు ఎన్డీయేకు ఇచ్చారు. ఇది చారిత్రక విజయం. 95 వేల మెజారిటీతో అభ్యర్థులను గెలిపించారు. మీ రుణం తీర్చుకోవడం మా బాధ్యత. దొంగ మాటలు చెప్పేవాళ్ల మాటలు నమ్మి బజారులో తిరగనిస్తే బతుకులు ఏమవుతాయో ఆలోచించాలి." అని సీఎం పిలుపునిచ్చారు "విశాఖ స్టీల్ ప్లాంట్ ను ఏ విధంగా కాపాడుకోవాలో ఆలోచిస్తు న్నాం.. కానీ ఒక పనికి మాలిన పార్టీ ఉంది.. ఆ పార్టీ నేతల పొట్ట నిండా అబద్ధాలే.

# నీట్ వివాదంపై సుదీర్ఘంగా విచారించిన 'సుప్రీం'..

## జులై 18కి వాయిదా

ఢిల్లీ: దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ యూజీ పేపర్ లీకేజీపై సుప్రీం కోర్టు గురువారం సుదీర్ఘంగా విచారించింది. అనంతరం తదుపరి విచారణను జులై 18కి వాయిదా వేసింది. మొదట దీనిపై శుక్రవారమే విచారణ చేపడతామని చెప్పినప్పటికీ.. సొలిసిటర్ జనరల్ అభ్యర్థన మేరకు ఇవాళే విచారణ చేపట్టి వాయిదాను పొడగించింది.ఈ వ్యవహారంపై ఎన్టీఏ (ఎన్టీఏ), కేంద్రం ఇప్పటికే తమ స్పందనలు తెలియజేశాయని చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ పేర్కొన్నారు. పిటిషనర్ల తరఫున వాదిస్తున్న న్యాయవాదులు.. కేంద్రం, ఎన్టీయే సమర్పించిన అఫిడవిట్‌లను ఇంకా అందుకోలేదని న్యాయమూర్తులు జేబీ పార్దీవాలా, మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం గమనించింది. వాటిని పరిశీలించేందుకు వీలుగా విచారణను జులై 18కి వాయిదా వేస్తున్నట్లు చీఫ్ జస్టిస్ చెప్పారు.మరోవైపు కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయని కచ్చితమైన ఆధారాలు లేవని కోర్టుకు తెలిపింది. కొన్ని సెంటర్లలో మాత్రమే పరీక్ష పేపర్ లీక్ జరిగినట్లు



వెల్లడించింది. లీకైన నీట్ పేపర్ బిహార్‌లోని ఒక్క పరీక్ష కేంద్రానికే పరిమితమైందని.. దేశమంతటా కాదని సీబీఐ కూడా సుప్రీం కోర్టుకు తెలిపింది.సోషల్ మీడియాలో కూడా ఇది వ్యాప్తి చెందలేదని చెబుతూ.. ఇందుకు సంబంధించిన వివరాలను సీల్డ్ కవర్‌లో కోర్టుకు అందజేసింది. ఎన్టీఏ భద్రతను వివరించడానికి ప్రశ్నపత్రం ముద్రణ, రవాణా, పంపిణీకి సంబంధించిన ప్రోటోకాల్‌లను కూడా వివరించింది.అయితే పేపర్ లీకేజీపై కోర్టు మరోసారి ఆందోళన వ్యక్తం చేసింది. కొందరు చేసిన తప్పుతో లక్షల మంది జీవితాలు ప్రభావిమయ్యాయని పేర్కొంది. పరీక్షను మళ్లీ జరిపేందుకు లీకేజీ పరిధి ఎక్కడి వరకుందో తెలుసుకోవాలని సూచించింది. సంబంధిత పత్రాలను సమర్పించాలని ఎన్టీయే, కేంద్రం, సీబీఐలను ఆదేశించింది.

# 24 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు..!

హైదరాబాద్ : ఈ నెల 24వ తేదీ నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఈ క్రమంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గురువారం మధ్యాహ్నం వివిధ శాఖల అధికారులతో అసెంబ్లీ నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ జితేందర్‌తో పాటు ప్రభుత్వ విప్‌లు రామచంద్ర నాయక్, ఆది శ్రీనివాస్‌తో పాటు పలువురు హాజరయ్యారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో గత కొద్ది రోజుల నుంచి



ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ఆయా శాఖల అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఎక్సైజ్ శాఖ ఆర్థికాంశాల గురించి మంత్రి జూపల్లికృష్ణారావు గురువారం సమీక్షించారు. ఉదయం 11 గంటలకు సమీక్ష ప్రారంభం కాగా, సాయంత్రం వరకు కొనసాగింది.ఈ నెల 24వ తేదీ నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. కానీ ఎన్ని రోజులు జరుగుతాయనే విషయంపై స్పష్టత రాలేదు. ఈ సమావేశాల్లో పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. అలాగే.. ముఖ్యమైన రైతు భరోసా పథకంపైనా కీలకమైన చర్చ జరిగే అవకాశం ఉన్నది. అసెంబ్లీలో చర్చించిన తర్వాత విధివిధానాలపై నిర్ణయానికి వస్తామని ఇది వరకే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. అలాగే, జాబ్ క్యాలెండర్‌ను కూడా రాష్ట్ర ప్రభుత్వం సమావేశాల్లో ప్రకటించే అవకాశం ఉన్నట్టు విశ్వసనీయవర్గాలు తెలిపాయి.

# సరసమైన ధరలకు నిత్యావసర సరుకులు:జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూలై 11-నిత్యావసర సరకుల ధరలు పెరుగుతున్న నేపథ్యంలో రైతు బజార్లలో సోనామసూరి బియ్యము, కందిపప్పు ధాన్యాలను సరసమైన ధరలకు వినియోగదారులకు విక్రయిస్తున్నామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. గురువారం పద్మావతి నగర్ లోని రైతు బజారు, టెక్కె మార్కెట్ యార్డులోని రైతు బజారు లలో నంద్యాల జిల్లా హోల్సేల్ మండి మర్చంట్ అసోసియేషన్ సౌజన్యంతో నాణ్యమైన సార్టెక్స్ కందిపప్పు, కర్నూలు సోనా మసూరి బియ్యాన్ని సరసమైన ధరలకు విక్రయించే ప్రత్యేక కౌంటర్లను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి లు ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు నిత్యావసర వస్తువులు అధికంగా ఉన్న నేపథ్యంలో రైతు బజార్లో ప్రత్యేక కౌంటర్లను ప్రారంభించి సోనా మసూరి బియ్యం, కందిపప్పులను సరసమైన ధరలకు అందివ్వాలని నిర్ణయించిందన్నారు. ఈ మేరకు దేశ వాలి రకం కందిపప్పు కిలో 160 రూపాయలు, స్టీమ్డ్ సోనామసూరి బియ్యం కిలో 49 రూపాయలు, సోనా మసూరి రా బియ్యం కిలో 48 రూపాయలు చొప్పున వినియోగదారులకు విక్రయిస్తున్నామన్నారు. రైతు బజార్ లోని కౌంటర్లలో ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి 7 గంటల వరకు వినియోగదారుల సౌకర్యం విక్రయిస్తామన్నారు. నంద్యాల పట్టణంలోని రెండు కేంద్రాలతో పాటు ఆత్మకూరు, డోన్, ఆళ్లగడ్డ పట్టణాలలోని రైతు బజార్లో కూడా ప్రత్యేక కౌంటర్లు ప్రారంభిస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రతి కుటుంబానికి ఒక కేజీ కందిపప్పు, ఐదు కేజీల బియ్యం కొనుగోలు చేసేందుకు అవకాశం కల్పించామన్నారు. జిల్లాలోని వినియోగదారులందరూ తమ ఆధార్ కార్డు తో పాటు క్యారీ బ్యాగ్ తీసుకొని కౌంటర్లలో నిత్యవసర సరుకులులు పొందే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో డీఎస్ఓ వెంకట రాముడు, మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి. అసిస్టెంట్ కమిషనర్ డాక్టర్ అంకిరెడ్డి. సివిల్ సప్లయ్ డిప్యూటీ తహసీల్దార్ ప్రసాద రావు , ఆర్డిఓ మల్లికార్జున్ రెడ్డి, రైస్ మిల్, దాల్మిల్, రిటైలర్లు, హోల్సేల్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలసిన పాణ్యం ఎమ్మెల్యే

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూలై 11-గురువారం నంద్యాల కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గారిని పాణ్యం ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరితా రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛాన్ని అందజేసారు. అనంతరం పాణ్యం నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.



# సంపాదకీయం

శుక్రవారం 12-07-2024

## ఆయుధమా... దరిద్రమా....

సరిగ్గా ఉపయోగిస్తే సోషల్ మీడియాను మించిన ఆయుధం లేదు. కానీ తప్పుగా ఉపయోగిస్తే దానంత దరిద్రమూ ఇంకొకటి లేదు. నిజానికి ప్రస్తుతం సోషల్ మీడియా ఎంత దారుణంగా ఉంటుందో రోజూ చూస్తూనే ఉన్నాం. నచ్చని వాళ్లపై ద్వేషాన్ని స్ప్రెడ్ చేయడం, నెగెటివిటీ పెంచడం. లేడీస్‌పై ఇష్టమొచ్చినట్లుగా పోస్టులు చేయడం, సెలబ్రెటీలను బూతులు తిట్టడం. ఇలా సోషల్ మీడియాలో జరిగే అకృత్యాలకి అడ్డు అదుపే లేకుండా పోయింది. కనీసం చిన్న పిల్లలు అనే ఇంగితం కూడా లేకుండా వారిపై కూడా సోషల్ మీడియాలో డబుల్ మీనింగ్ ట్రోల్స్, మీమ్స్ క్రియేట్ చేస్తున్నారు కొంతమంది దరిద్రులు.ఎవరు ఎటు పోతే ఏంటి.. అతనికి వ్యూస్ కావాలి. అతని పర్వర్షన్ హైలైట్ కావాలి. అందుకు ఏమైనా చేస్తారు.. ఎంతకైనా తెగిస్తారు. సభ్య సమాజంతో పని లేదు.. తమ మైండ్‌లో ఉన్న చెత్తనంతా సోషల్‌మీడియాలోకి డంప్ చేస్తారు. పగలబడి నవ్వుకుంటారు. అందుకు తండ్రీకూతుళ్ల పవిత్ర బంధాన్ని కూడా వాడుకుంటారు. సోషల్ మీడియా ఎంత వికృతంగా తయారైందో.. ఇన్‌ఫ్లూయెన్సర్ల ముసుగులో ఎలాంటి నరరూప రాక్షసులు ఉన్నారో మరోసారి తెరపైకి వచ్చింది.ప్రణీత్ హనుమంతు వీడియో చాటింగ్. అందులో అతని తూతుంబర్ బ్యాచ్ చేసిన కామెంట్స్. వీళ్ల వల్గర్ కామెంట్స్ ఎంత దిగజారాయో. వాళ్ల సంభాషణ చూసినవాళ్ల మైండ్ ఎలా మారిపోతుంది. ఇప్పుడు సోషల్ మీడియా మైనర్ల చేతిలోకి కూడా వచ్చేసింది. వాళ్లపై ఎలాంటి ఎఫెక్ట్ చూపిస్తుందో స్పెషల్ గా చెప్పాల్సిన పనిలేదు. ఈ వీడియోలో తండ్రీకూతుళ్ల గురించి అసభ్యంగా మాట్లాడిన ప్రణీత్ హనుమంతు బ్యాచ్.. తమ పిల్లల విషయంలోను అలాగే బిహేవ్ చేస్తారా? ఇలాగే.. వికృతానందం పొందుతారా ? చిన్నపిల్లలపై వీళ్ల పైశాచిక కామెంట్స్ పై సోషల్ మీడియాలో పెద్ద దుమారమే రేగింది. యాక్టర్ సాయి ధరమ్ తేజ్ ట్వీట్ తో మొత్తం ఇండస్ట్రీ దీనిపై డిబేట్ చేసింది. దీంతో సీఎం రేవంత్ దీనిపై సీరియస్ అయ్యారు.. వెంటనే నిందితులపై కేసు నమోదు చేయాలని ఆదేశించారు. అమెరికా పారిపోతుండగా ప్రణీత్‌ను బెంగుళూరులో అరెస్ట్ చేశారు హైదరాబాద్ పోలీసులు. త్వరలోనే అతడ్ని హైదరాబాద్ తీసుకువస్తారని సమాచారం. ఇప్పటికే ప్రణీత్‌పై పోక్సో సహా పలు సెక్షన్ల కింద కేసు నమోదైంది. చాలా కాలంగా కామెడీ పేరుతో డబుల్ మీనింగ్ డైలాగులు, బూతులతో యూట్యూబ్ సహా సోషల్ మీడియాలో ప్రణీత్ వీడియోలు పోస్ట్ చేస్తున్నాడు. నలుగురు ఐదుగురు ఫ్రెండ్స్‌తో కలిసి ఏదో ఒక టాపిక్ మీద చర్చ పెడుతూ అసభ్యకరమైన కామెంట్లు చేస్తున్నాడు. ఇలానే తాజాగా ఓ తండ్రీకూతుళ్ల వీడియోపై ఇష్టమొచ్చినట్లుగా మాట్లాడుతూ ప్రణీత్ రెచ్చిపోయాడు.ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో మొదటిగా హీరో సాయి ధరమ్ తేజ్ దీనిపై ఇండైరెక్ట్‌గా స్పందించారు. సోషల్ మీడియాలో మృగాలు ఎక్కువైపోయాయి.. తల్లిదండ్రులు దయచేసి మీ పిల్లల ఫొటోలు, వీడియోలు ఇందులో పెట్టేటప్పుడు జాగ్రత్తగా ఉండండి అంటూ సాయి తేజ్ ఓ పోస్ట్ చేశారు. ఈ పోస్ట్ తర్వాత టాలీవుడ్ యంగ్ హీరోలు మంచు మనోజ్, విశ్వక్ సేన్, అడివి శేష్, కార్తికేయ, సుధీర్ బాబు సహా పలువురు ప్రణీత్‌పై చర్యలు తీసుకోవాలంటూ ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలను కోరారు. సెలబ్రెటీలు వరుసగా పోస్టులు పెట్టడంతో ప్రభుత్వాలు కూడా వెంటనే స్పందించాయి. సదరు యూట్యూబర్‌పై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చాయి. ఇచ్చిన మాట ప్రకారం పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి ప్రణీత్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.అయితే తాను చేసింది తప్పేనని.. అనుకోకుండా అలా వీడియో చేశానంటూ ప్రణీత్ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ చేశాడు. దయచేసి తన తల్లిదండ్రులను ఇందులోకి లాగొద్దంటూ రిక్వెస్ట్ చేశాడు. ఈ మేరకు క్షమాపణలు చెబుతూ కూడా ఓ వీడియోను పోస్ట్ చేశాడు. కానీ నువ్వు చేసింది చిన్న తప్పు కాదు పెద్ద క్రైమ్ అంటూ నెటిజన్లు ప్రణీత్ వెంటపడి మొత్తానికి అరెస్ట్ చేయించే వరకూ సోషల్ మీడియాలో పెద్ద ఉద్యమమే చేశారు.మరి అరెస్ట్ ప్రాబ్లమ్ సాల్వ్ అవుతుందా..? కానే కాదు.. ఎందుకంటే దొరికింది ఒక్కరే. ఇలాంటి బ్యాచ్ కుప్పలు తెప్పలుగా ఉన్నారు. వీరు చేసే అరాచకాలకు అనేక మంది ఇన్ఫ్లుయెన్స్ అవుతున్నారు. ఈ పరాకాష్టకు తోడు చిన్న పిల్లలపై అఘాయిత్యాలు. చిన్న పిల్లల్ని బయటకు పంపించాలంటే వణికిపోతున్నారు పేరెంట్స్. అయినా చిన్న పిల్లలపై వర్గర్ లాంగ్వేజ్ ఏంటీ బుద్ధి లేకపోతే సరి.చిన్న పిల్లలపైనే కాదు.. సోషల్ మీడియాలో ఏది పెట్టిన ఇప్పుడు వైరలే అవుతోంది. పెరుగుతున్న టెక్నాలజీతో ప్రపంచంలో ఎక్కడేం జరిగినా క్షణాల్లో తెలుస్తోంది. దీనికి తోడు టాపిక్ ఏదైనా.. మన ఓపినియన్‌ను ఎంచక్కా చెప్పుకునే ఫ్రీడమ్ ఉంది. ట్రెండ్‌కు తగ్గట్టు మారడం.. సోషల్ మీడియాను ఉపయోగించుకోవడం పెద్ద తప్పేమీ కాదు. కానీ ఏం చేసినా చెల్లుబాటు అవుతుందనో.. ఏం అన్నా తమనేం చేయలేరన్న ధీమా వచ్చేస్తుందో అప్పుడు అన్నీ అదుపు తప్పుతాయి. కామెంట్లు కంట్రోల్ తప్పుతాయి. లేటెస్ట్ గా జరిగింది కూడా అదే.ఇలాంటి ఘటనలు ఎందుకు జరుగుతున్నాయి? ఎందుకు ఇంతలా దిగజారి మాట్లాడుతున్నారు? వాట్సాప్ , ట్విట్టర్ , ఫేస్బుక్ , యూట్యూబ్ ఇలా ప్లాట్‌ఫామ్ ఏదైనా సరే. అన్నింటినీ నెగిటివ్ కోణంలోనే చూస్తున్నారు. ఏదైనా పోస్టు పెడితే దానికి బాధ్యతాయుతంగా కామెంట్ చేసేవారు ఎంతమంది? అయితే బూతుపురాణం.. లేదంటే క్యారెక్టర్ అసోసియేషన్. అదీ కాకపోతే అంతకుమించిన అలిగేషన్స్ చేయడం. అంతేకాని ఆ పోస్టు దేని గురించి.. ? అది నిజమేనా? కాదా? అని ఫ్యాక్ట్ చేసుకునేది లేదు. చేతిలో ఫోన్ ఉంది కదా అని.. రెచ్చిపోవడం మాత్రమే జరుగుతోంది.పచ్చి బూతులతో నిండిపోతున్న పోస్టులను చూస్తే అసలు వారు చదువుకున్న వారేనా అన్న డౌట్ రాక మానదు. ఎందుకంటే సోషల్ మీడియా ఉపయోగిస్తున్నారంటేనే కాస్తో కూస్తో చదువుకున్నవారై ఉంటారు. మరి వారికి ఆ చదువు నేర్పిన సంస్కారం ఇదేనా ? ఎదురుగా లేరు కదా అని ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే నొచ్చుకునే మనసులు ఉంటాయి. మొన్నటికి మొన్న ఓ తల్లి పిల్లల పట్ల నిర్లక్ష్యం వహించిందని ట్రోల్ చేశారు.

# ఐఏఎస్ అంటూ మోసం..2 కోట్ల వరకట్నం

హైదరాబాద్, జూలై 11జూలై 11, (న్యూస్ పల్స్) ఈ మధ్యకాలంలో మోసం చేసి వివాహాలు చేసుకుంటున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. ఖిలాడి లేడీలు ఈ తరహా వివాహాలను చేసుకుంటున్న వ్యవహారం ఈ మధ్య కాలంలో ఎక్కువగా వెలుగులోకి వస్తున్నాయి. అమ్మాయిలను మోసం చేస్తున్న అబ్బాయిల సంఖ్య కూడా తక్కువేమీ కాదు. విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నామని, పెద్ద పెద్ద కంపెనీలు నిర్వహిస్తున్నామని చెప్పి భారీ మొత్తంలో కట్న కానుకలు తీసుకుని మోసం చేస్తున్న కేసులు అనేకం వెలుగులోకి వచ్చాయి. తాజాగా ఇటువంటి కేసు మరొకటి వెలుగు చూసింది. తానో ఐఏఎస్ ఆఫీసర్ ని అంటూ యువతిని బురిడీ కొట్టించి వివాహం చేసుకున్న ఓ ప్రబుద్ధుడు.. ఆమె వద్ద నుంచి రెండు కోట్ల రూపాయలు వసూలు చేయడంతోపాటు అదనపు కట్నం కోసం వేధింపులకు గురి చేయడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన మేడ్చల్ జిల్లా జీడిమెట్లలోని బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. దీనికి సంబంధించిన వివరాలు ఎలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా ఏన్కూరు మండలం రాజలింగాలకు చెందిన నల్లమోతు సందీప్ కుమార్ (38) కర్ణాటక ఐఏఎస్ కేడర్ లో ఎంపికైనట్లు 2016లో ఊరంతా గొప్పగా చెప్పుకున్నాడు. తానో ఐఏఎస్ ఆఫీసర్ ను అంటూ ఓ మాట్రిమోనీలో వివరాలు కూడా నమోదు చేశాడు. ఈ వివరాలను చూసిన బెల్జియంలో ఉద్యోగం చేస్తున్న ఏపీలోని కర్నూలు జిల్లా ఆదోని పట్టణానికి చెందిన అరిమిల్లి శ్రావణి (34) కుటుంబీకులు అతడిని సంప్రదించారు. తమ కుమార్తె గురించి చెప్పడంతో పాటు వివాహాన్ని కుదుర్చుకున్నారు. వివాహ సమయంలో రూ.50 లక్షల రూపాయల కట్నంతోపాటు ఇతర లాంఛనాలు ఇచ్చి 2018లో ఘనంగా వివాహం జరిపించారు. ఆ తర్వాత కాలంలో అతని వ్యవహారం మెల్లగా బయటపడుతూ వచ్చింది. ఐఏఎస్ ఆఫీసర్ అని చెప్పిన ఆయన విధులకు వెళ్ళకపోవడంతోపాటు చిత్ర విచిత్రంగా ప్రవర్తిస్తూ శ్రావణ్ కి అనుమానాన్ని కలిగించాడు. తాను ఐఏఎస్ ఆఫీసర్ ను కాదన్న విషయం ఇంట్లో తెలిస్తే ఇబ్బందులు వస్తాయని భావించిన సందీప్ కుమార్ మరో కట్టు కథను అల్లాడు. తనకు ఐఏఎస్ అధికారిగా పని చేయడం ఇష్టం లేదని రేడియాలజిస్ట్ గా ఉద్యోగం చేస్తానని భార్యకు చెప్పి నిత్యం విధులకు వెళ్లి వస్తున్నట్లు నమ్మించాడు. ప్రస్తుతం మల్లంపేట గ్రీన్ వ్యాలీ రోడ్డులో నివాసం ఉంటున్నారు. వీరికి కుమార్తె, కుమారుడు కూడా ఉన్నారు. విధులకు మాత్రమే వెళుతున్న సందీప్ కుమార్ రూపాయి కూడా ఇంటికి ఇవ్వకపోవడంతో భార్య సంపాదనపై ప్రశ్నించింది. సంపాదనంతా ఏదని నిలదీసింది. దీనికి మరో కట్టు కథను అల్లిన సందీప్ కుమార్ వైద్యం ద్వారా తాను రూ.40 కోట్లు ఆర్జించానని, ఆదాయ పన్ను చెల్లించకపోవడంతో అధికారులు బ్యాంకు ఖాతాను సీజ్ చేశారని చెప్పాడు. అవి రావాలంటే రెండు కోట్ల చెల్లించాలి అని చెప్పడంతో భార్య మిత్రుల ద్వారా రెండు కోట్ల రూపాయలను సమకూర్చింది.భర్త సంపాదించిన 40 కోట్ల రూపాయలు మొత్తం వస్తుందన్న ఉద్దేశంతో తెలిసిన వారి దగ్గర నుంచి రెండు కోట్ల రూపాయలు మొత్తాన్ని సమకూర్చి భర్తకు అందించింది. అయితే, సందీప్ కుమార్ భారీ సమకూర్చిన రెండు కోట్ల రూపాయలను తన తండ్రి విజయకుమార్ (70), అమెరికాలో ఉంటున్న సోదరి మోతికూరి లక్ష్మి సాహితి (35) ఖాతాలకు బదిలీ చేశాడు. వివాహ సమయంలో ఇచ్చిన ఆభరణాలను సందీప్ కుమార్ తల్లి మాలతి (59) బ్యాంకులో తనఖా పెట్టి డబ్బు తీసుకుంది. రెండు కోట్ల రూపాయలు ఇచ్చిన తర్వాత కూడా భర్త తన సంపాదించిన డబ్బులు తీసుకురాకపోవడంతోపాటు రకరకాల కథలు చెబుతుండడంతో భార్యకు అనుమానం వచ్చింది. అతడు గురించి వాకబు చేయడం మొదలు పెట్టింది. ఈ క్రమంలోనే భర్త ఐఏఎస్ ధ్రువపత్రంతోపాటు రేడియాలజిస్ట్ సర్టిఫికెట్ నకిలీవని శ్రావణి గుర్తించింది. ఇంత జరిగిన తర్వాత కూడా సందీప్ కుమార్ అదనపు కట్నం తీసుకురావాలని భార్యను వేధిస్తుండడంతో ఆమె బాచుపల్లి పోలీసులకు ఇటీవల ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడితోపాటు అతడి తల్లిదండ్రులను అదుపులోకి తీసుకుని బుధవారం న్యాయస్థానంలో హాజరు పరిచారు. మరో నిందితురాలు లక్ష్మి సాహితీ పరారీలో ఉన్నట్లు సిఐ జే ఉపేందర్ వెల్లడించారు..

## సుప్రీంకోర్టులో మల్టీ ఫెసిలిటీ సెంటర్‌ను ప్రారంభించిన సీజేఐ



న్యూఢిల్లీ జూలై 11 : సుప్రీంకోర్టులో మల్టీ ఫెసిలిటీ సెంటర్‌ను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ సహా పలువురు సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు. అనంతరం సీజేఐ జస్టిస్ చంద్రచూడ్ మాట్లాడుతూ ఫెసిలిటీ సెంటర్ నిర్మాణంతో ప్రజలకు సులభంగా న్యాయం జరుగుతుందన్నారు. మల్టీ పర్పస్ సెంటర్ 'యాక్సెస్ టూ జస్టిస్ ఫర్ ఆల్' క్యాంపెయిన్‌లో భాగమని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఆవరణలోని యూకో బ్యాంక్ ఎదురుగా ఉన్న సీ-ఇన్ గేటు సమీపంలో ఈ భవనాన్ని నిర్మించారు. ఫెసిలిటీ సెంటర్ నిర్మాణం వెనుక ప్రధాన ఉద్దేశం ఏంటంటే.. ప్రాసిక్యూటర్లు, న్యాయవాదులందరూ ఒకే చోట కేసులు నమోదు చేయడానికి, కేసులకు సంబంధించిన సమాచారాన్ని పొందేందుకు వీలుగా నిర్మించారు. దాంతో సేవల్లో నాణ్యత పెరుగనున్నది. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ సీజేఐపై ప్రశంసలు కురిపించారు. ఆయన ఎప్పుడూ హడావుడిగా ఉంటారని తాను చెప్పగలనని.. ఆయన దేశంలోని న్యాయవాదులకు, కక్షిదారులకు ఏదో ఒకటి చేయాలనుకుంటున్నారని పేర్కొన్నారు. ఆయన వేగం, భవిష్యత్ గురించి ఆలోచనలను చూసి తాము ఆశ్చర్యపోయామని.. ఈ దేశ న్యాయ వ్యవస్థపై ఆయనకున్న నిబద్ధతకు ఈ ఫెసిలిటీ సెంటర్ ఓ ఉదాహారణ అని పేర్కొన్నారు.

## అనంత్ అంబానీ పెళ్లికి బెంగాల్ సీఎం.. మహారాష్ట్ర నేతలతో దీదీ భేటీ

న్యూఢిల్లీ: పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మహారాష్ట్ర పర్యటనకు వెళ్లనున్నారు. రేపు ముంబైలో జరగనున్న ప్రముఖ పారిశ్రామిక వేత్త, రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేశ్ అంబానీ చిన్న కుమారుడు అనంత్ అంబానీ ? రాధికా మర్చంట్ వివాహ వేడుకల్లో పాల్గొననున్నారు. ఈ పర్యటన సందర్భంగా దీదీ మహారాష్ట్ర నేతలతో భేటీ కానున్నారు. ఉద్ధవ్ ఠాక్రే శరద్ పవార్, అఖిలేష్ యాదవ్‌తో విడివిడిగా భేటీ కాబోతున్నారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత వీరితో సమావేశం కానున్న దీదీ.. జాతీయ రాజకీయాలపై చర్చించనున్నారు. 'ముఖేశ్ అంబానీ కుమారుడి పెళ్లి కోసం నేను ముంబై వెళ్తున్నాను. రేపు ఉద్ధవ్ ఠాక్రేతో నాకు అపాయింట్‌మెంట్ ఉంది. అలాగే శరద్ పవార్‌ను కూడా కలవనున్నా. లోక్‌సభ ఎన్నికల తర్వాత వారితో సమావేశం కానున్నాను. రాజకీయ చర్చ ఉంటుంది. సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ కూడా అక్కడికి వస్తారు. ఆయన్ని కూడా కలిసే అవకాశం ఉంది' అని సీఎం మమతా బెనర్జీ మీడియాకు తెలిపారు.




## ఫోన్ ట్యాపింగ్ తో సంబంధం లేదు

హైదరాబాద్, జూలై 11తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు తుది దశకు చేరుకుంది. ఈ కేసులో ఇప్పటికే పలు సంచలన విషయాలు బయటకువచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా, ఈ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించి ప్రధాన నిందితుడు, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు రాసిన సంచలన లేఖ ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.ఫోన్ ట్యాపింగ్ కేసు వ్యవహారంలో ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు ప్రధానంగా ఆరోపణలు ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభాకర్ రావు అమెరికా వెళ్లిపోయారు. అయితే ఈ కేసులో ఆయనను ప్రధాన నిందితుడిగా చేర్చారు. ఈ నేపథ్యంలో ఆయన అమెరికా నుంచి పోలీసులకు రాసిన ఓ లేఖ ఆలస్యంగా బయటకు వచ్చింది. జూన 23న ప్రభాకర్ రావు జూబ్లీహిల్స్ పోలీసులకు లేఖ రాశారు.ఫోన్ ట్యాపింగ్ కేసుతో నాకు సంబంధం లేదని లేఖలో పేర్కొన్నారు. జూన్ 26న తాను ఇండియాకు తిరిగి రావాల్సి ఉండేదని.. అనుకోకుండా ఆరోగ్యం సహకరించక పోవడంతో అమెరికాలోనే ఉండాల్సి వచ్చిందని వివరించారు. గత కొంతకాలంగా క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. అమెరికాలోని వైద్యుల సూచన మేరకే చికిత్స తీసుకుంటున్నట్లు ప్రభాకర్ వెల్లడించారు.'ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో పోలీసులకు సహకరించేందుకు నేను సిద్ధంగా ఉన్నాను. కానీ ప్రస్తుతం నేను అనారోగ్యంతో బాధపడుతున్నా. నాకు గతంలో ఉన్న మలిగ్నెంట్ క్యాన్సర్‌తోపాటు ఇప్పుడు బీపీ కూడా విపరీతంగా పెరిగింది. అందుకే రాలేకపోతున్నా. కావాలనే నాపై కొంతమంది అసత్య ఆరోపణలు చేస్తూ మీడియాలకు లీకులు ఇస్తున్నారు. ఇప్పటికే నాతోపాటు నా కుటుంబ సభ్యులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తనకు గతంలో ఉన్న మలిగ్నెంట్ క్యాన్సర్‌తో పాటు ఇప్పుడు బీపీ పెరిగిందని ప్రభాకరరావు లేఖలో తెలిపారు. తనపై అసత్య ఆరోపణలు చేస్తూ మీడియాకు లీకులిస్తున్నారని.. దీని వల్ల తాను, తన కుటుంబం మానసికంగా ఇబ్బంది పడుతున్నామని చెప్పారు. ఓ పోలీస్ అధికారిగా తాను ఎలాంటి తప్పూ చేయలేదని.. చట్టపరంగా విచారణ జపించాలని కోరారు. ఆరోగ్య సమస్యల నుంచి పూర్తిగా కోలుకున్నాక.. పోలీసుల ముందు హాజరై అన్ని ప్రశ్నలకు సమాధానం చెబుతానని లేఖలో స్పష్టం చేశారు. , బీఆర్ఎస్ హయాంలో అనధికారికంగా రాజకీయ నేతలు, పలువురు ప్రముఖులు, కొందరు ప్రైవేట్ వ్యక్తుల ఫోన్లను ట్యాప్ చేశారని ఆరోపణలున్నాయి. కొత్త ప్రభుత్వం అధికారంలోకి రాగానే.. ట్యాపింగ్‌కు సంబంధించిన ఆధారాలు ధ్వంసం చేశారనే అభియోగాల నేపథ్యంలో ప్రభుత్వం ప్రత్యేక సిట్ ఏర్పాటు చేసింది. ఇప్పటికే ఈ కేసులో ఎస్ఐబీ మాజీ అధికారులు ప్రణీత్ రావు, భుజంగరావు, తిరుపతన్న, రాధాకిషన్ రావులను పోలీసులు అరెస్ట్ చేశారు. వీరిపై ఐటీ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకరరావుపైనా ఇప్పటికే నాన్ బెయిలబుల్ పీటీ వారెంట్ జారీ అయ్యింది. ఇటీవలే ఈ కేసుకు సంబంధించి నిందితులకు కోర్టు బెయిల్ నిరాకరించింది. కేసు విచారణలో ఉండగానే పలు సంచలన విషయాలు బయటపడ్డాయి. ఈ అంశంపై సిట్ పూర్తిస్థాయిలో విచారణ కొనసాగుతోంది.ఓ పోలీస్ అధికారిగా నేను ఎలాంటి తప్పు చేయలేదు. టెలీకాన్ఫరెన్స్ లేదా మెయిల్ ద్వారా ఎలాంటి సమాచారం ఇవ్వాలన్న నేను ఇస్తాను. నేను చాలా క్రమశిక్షణతో విధులు నిర్వహించా. నేనేం తప్పించుకుపోలేదు. ఎక్కడికీ పారిపోయే పరిస్థితి కూడా లేదు. పూర్తిగా కోలుకున్నాక మీ ముందు హాజరవుతా. అప్పుడే మీరు అడిగే అన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇస్తాను. గతంలో కూడా పలుమార్లు ఉన్నతాధికారుకులకు ఇదే విషయాన్ని వాట్సాప్ ద్వారా చెప్పాను. నా దృష్టికి వచ్చిన ఈ సమాచారాన్ని విచారణ అధికారికి ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాను.' అంటూ లేఖలో పేర్కొన్నారు.

## ఇంధన అన్వేషణ, ఉత్పత్తి రంగాల్లో భారీ పెట్టుబడులకు అవకాశం : హర్దీప్ సింగ్ పూరి

ఇంధన ఉత్పత్తి, అన్వేషణ రంగాల్లో భారత్‌లో భారీ పెట్టుబడి అవకాశాలున్నాయని కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి అన్నారు. ఈ రంగాల్లో 2030 నాటికి భారత్‌లో ఏకంగా 100 బిలియన్ డాలర్ల పెట్టుబడికి అవకాశాలున్నాయని వెల్లడించారు. ఢిల్లీలోని భారత్ మంటపంలో గురువారం జరిగిన ఓ కార్యక్రమంలో మంత్రి మాట్లాడారు.భారత్‌లో ఇంధన వనరుల అన్వేషణ, ఇంధన ఉత్పత్తిలో అవకాశాల గురించి ఈ వేదికపై చర్చ జరిగింది. భారత్‌లోని 26 అవక్షేప బేసిన్లలో ఇప్పటికీ ఇంధన వనరుల అన్వేషణ, వెలికితీతకు అపార అవకాశాలు ఉన్నాయని మంత్రి తెలిపారు. మన వద్ద భూగర్భ వనరులు ఉన్నా గతంలో తగినంతగా ఈ రంగాల్లో పురోగతి చోటుచేసుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.భారత్‌లో కేవలం పది శాతం అవక్షేప బేసిన్స్‌లో ఇంధన వనరుల వెలికితీత జరుగుతున్నదని పేర్కొన్నారు. ఇది త్వరలో 16 శాతానికి పెరుగుతుందని మంత్రి వివరించారు. అంతర్జాతీయ సంక్షోభ సమయంలో భారత్ తన చమురు సరఫరాదారును మార్చని పక్షంలో భారత్‌లో ఇంధన ధరలు విపరీతంగా పెరిగిఉండేవని తెలిపారు. ఇంధన అన్వేషణకు భారత్ శాస్త్రీయ సాంకేతిక పరిజ్ఞానాన్ని సమకూర్చుకుంటోందని, నూతన డేటాను సమీకరించేందుకు రూ. 7500 కోట్లు వెచ్చిస్తోందని పేర్కొన్నారు.



# ప్రవీణ్ ప్రకాష్ స్వచ్ఛంద పదవీ విరమణకు గ్రీన్ సిగ్నల్

విజయవాడ, జూలై 11, ఆంధ్రప్రదేశ్ సీనియర్ ఐఏఎస్ అధికారి ప్రవీణ్ ప్రకాష్ చేసుకున్న వాలంటరీ రిటైర్మె?ంట్ దరఖాస్తును రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. 1994 బ్యాచ్‌కు చె?ందిన ప్రవీణ్ ప్రకాష్ మరో ఏడేళ్ల సర్వీస్ ఉండగానే పదవీ విరమణ చేయనున్నారు.2031 జూన్ 30వ తేదీన రిటైర్ కావాల్సి ఉన్నా ఏపీలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు కావడంతో ప్రవీణ్ ప్రకాష్ విఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకున్నారు. ఆయన దరఖాస్తును పక్షం రోజుల వ్యవధిలోనే రాష్ట్ర ప్రభుత్వం అమోదించింది. ఈ ఏడాది జూన్ 25వ తేదీన వీఆర్ఎస్ కోసం ప్రవీణ్ ప్రకాష్ దరఖాస్తు కోగా దానిని అమోదిస్తూ మంగళవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు.ఏడాదిన్నర కిందటే వీఆర్ఎస్ తీసుకోవాలని భావించిన ప్రవీణ్ ప్రకాష్, సన్నిహితుల సూచన మేరకు అప్పట్లో వీఆర్ఎస్ పై వెనక్కు తగ్గారు. అప్పట్లో ముఖ్యమంత్రి కార్యాలయంలో పెత్తనం చెలాయిస్తున్నారని ఐఏఎస్ అధికారుల నుంచి విమర్శలు రావడంతో ఆయనను విద్యాశాఖకు బదిలీ చేశారు. ఆ సమయంలో పదవీ విరమణ చేసి క్రియాశీల రాజకీయాల్లోకి ప్రవేశించాలని భావించారుఅదే సమయంలో ఐదారు సార్లు కేంద్ర సర్వీసులకు వెళ్లేందుకు విఫలయత్నం చేశారు. ఆయన దరఖాస్తు చేసిన ప్రతిసారి కేంద్రం దానిని తిరస్కరించింది. ఆలిండియా సర్వీస్ రూల్స్‌కు విరుద్ధంగా సీనియర్ ఐఏఎస్ అధికారులతో వ్యవహరించారని విమర్శలు ఎదుర్కొన్నారు. ఆయన చర్యలతో ఇబ్బందులకు గురైన అధికారులు డిఓపిటి, కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదులు చేయడంతో ప్రవీణ్ ప్రకాష్‌ను కేంద్ర సర్వీసుల్లోకి తీసుకోడానికి నిరాకరించినట్టు ప్రచారం జరిగింది.ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత ప్రవీణ్ ప్రకాష్ తనకు రాజకీయంగా ఇబ్బందులు తప్పవని భావించారు. కొత్త ప్రభుత్వం కొలువుదీరిన కొద్ది రోజుల్లోనే ఆయన విఆర్ఎస్‌కు దరఖాస్తు చేసకున్నారు. ప్రవీణ్ ప్రకాష్ వీఆర్ఎస్ సెప్టెం బరు 30 నుంచి అమల్లోకి వస్తుందని నోటిఫికేషన్లో పేర్కొన్నారు.ఏపీలో టీడీపీ ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే ప్రవీణ్ ప్రకాష్‌ను విద్యాశాఖ బాధ్యతల నుంచి తప్పించారు. జీఏడీలో రిపోర్టు చేయాలని సూచించింది. మరోవైపు వీఆర్ఎస్ దరఖాస్తు చేయడంలో కూడా ప్రవీణ్ ప్రకాష్ గందరగోళం సృష్టించారు. వీఆర్ఎస్ కోసం చేసిన దరఖాస్తులో చేతిరాతతో సంతకం చేయకుండా డిజిటల్ సంతకం చేశారు. అది చెల్లదని దరఖాస్తును తిప్పి పంపడంతో మరోసారి దరఖాస్తు సమర్పించారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు విఆర్ఎస్ అస్త్రం ప్రయోగించారని సచివాలయంలో ప్రచారం జరిగింది.ఏపీలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే తాను పని చేయలేనంటూ ఎన్నికల ముందు నుంచి ప్రవీణ్ ప్రకాష్ చెబుతూ వచ్చారు. తనకు మంచి ప్రైవేట్ ఉద్యోగం చూడాలని అప్పట్లో ఓ ఐఏఎస్‌కు వాట్సప్ సందేశం కూడా పంపారని సమాచారం.విద్యాశాఖలో ఉండగా గత ఏడాది బడిఈడు పిల్లలు బడి బయట కని పిస్తే ఉద్యోగానికి రాజీనామా చేస్తానంటూ హడావుడి చేశారు. విద్యాశాఖలో వింత నిర్ణయాలతో ఇబ్బంది పెట్టినట్టు ఉపాధ్యాయులు వాపోయేవారు. సమీక్షలు, శిక్షల పేరుతో ఒత్తిడి పెంచేవారని ఉపాధ్యాయ సంఘాలు ఆరోపించాయి. సార్వత్రిక ఎన్నికలకు ముందు ఉత్తరప్రదేశ్ నుంచి ఎంపీగా పోటీకి ప్రయత్నాలు చేస్తున్నారని, ఉద్యోగానికి రాజీ నామా చేస్తారని కూడా ప్రచారం సాగింది.కాగా ఢిల్లీలో తాను పనులు చక్కబెడతానని చెప్పుకుని ఏపీ సీఎంఓలో అంతులేని అధికారాన్ని అనుభవించారని ప్రవీణ్ ప్రకాష్ విమర్శలు ఎదుర్కొన్నారు. రశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి స్థానం నుంచి ప్రవీణ్ ప్రకాష్ ను ఏపీ ప్రభుత్వం గత నెలలో బదిలీ చేసింది. దాంతో ఆయన వీఆర్ఎస్ నిర్ణయం తీసుకున్నారు. ప్రవీణ్ ప్రకాష్ స్థానంలో కోన శశిధర్‌కు ఆ బాధ్యతలు అప్పగించారు. అయితే వైసీపీ హయాంలో తాను అధికార పక్షంతో అంటకాగినట్లు వచ్చిన ఆరోపణలపై ప్రవీణ్ ప్రకాష్ స్పందించారు. తాను ఎవరినీ లక్ష్యంగా చేసుకుని పనిచేయలేదని, పాఠశాల విద్యాశాఖలో తాను కావాలని ఎవర్నీ అవమానించలేదని ఓ వీడియో విడుదల చేయడం తెలిసిందే. తాను ఎవరినైనా టార్గెట్ చేశానని అనిపిస్తే తనను క్షమించాలని చేతులు జోడించి ప్రార్థిస్తున్నానన్నారు. ఉపాధ్యాయులు, సిబ్బందిని తాను తనిఖీల పేరుతో అవమానించాను అనే వదంతుల్లో వాస్తవం లేదన్నారు. విద్యా శాఖలో, విద్యా వ్యవస్థలో మార్పు కోసం, మెరుగైన వ్యవస్థ కోసం మాత్రమే పని చేశానని సీనియర్ ఐఏఎస్ ప్రవీణ్ ప్రకాష్ వెల్లడించారు.వైసీపీ ప్రభుత్వంలో వివాదాస్పద నిర్ణయాలతో అందరికి దూరమైన ప్రవీణ్ ప్రకాష్ విజయవాడ మునిసిపల్ కమిషనర్‌గా పనిచేసిన సమయంలో ఎవరిని ఖాతరు చేయకుండా రోడ్ల విస్తరణ చేపట్టారు. 20ఏళ్ల క్రితం నగరంలోని ప్రధాన రోడ్ల విస్తరణ ప్రవీణ్ ప్రకాష్ కమిషనర్‌గా ఉన్న సమయంలోనే చేపట్టారు. నగర అవసరాలకు అనుగుణంగా రోడ్లు లేకపోవడంతో మాస్టర్ ప్లాన్‌కు అనుగుణంగా రోడ్ల విస్తరణ చేపట్టారు.2002-2003 మధ్య కాలంలో విజయవాడలోని ఎంజి రోడ్డు, కార్ల్ మార్క్స్ రోడ్ల విస్తరణ చేపట్టారు. దీనిపై పెద్ద ఎత్తున వ్యతిరేకత వచ్చినా వెనుకంజ వేయలేదు. నగరంలో పెరిగిన రద్దీని అప్పుడు విస్తరించిన రోడ్లు కొంత మేరకు ఆదుకుంటున్నాయి. పాతబస్తీ వంటి ఇరుకు ప్రాంతాల్లో కూడా రోడ్లను విస్తరించి ఘనత ప్రవీణ్ ప్రకాష్‌కే దక్కింది. బ్రాహ్మణ వీది, పండిట్ జవహర్ లాల్ నెహ్రూ రోడ్డు, కేటీ రోడ్డు, బిఆర్టీ రోడ్లను కూడా ప్రవీణ్ ప్రకాష్ విస్తరించారు. ఆ తర్వాత వచ్చిన అధికారులు ఎవరు విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్‌లో ఆ స్థాయిలో ప్రభావం చూపించలేకపోయారు.

## మైనర్ బాలిక హత్య కేసు?నిందితుడు ఆత్మహత్య

విశాఖపట్నం,రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టిం చిన అనకాపల్లి మైనర్ బాలిక హత్య కేసులో కీలక మలుపు చోటు చేసుకుంది. ఈ కేసులో నిందితుడు సురేష్ ఆత్మహత్య చేసుకు న్నాడు. అందరూ అనుమానించిన ట్లుగానే నిందితుడు బలవన్మరణానికి పాల్ప డ్డాడు. గత నాలుగు రోజులుగా నిందితుడి కోసం పోలీసులు 12 బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టారు. అయితే నిందితుడు ఫోన్ వాడకపోవడంతో అతడికి కనుగొనడం పోలీసులకు సవాల్గా మారింది. చివం ్కు రాంబిల్ల మండలం కొప్పుగుండు పాలెంలో నిందితుడు సురేష్ మృత దేహం లభ్యమైంది. కొప్పుగొండపాలెం పరిసరాలలో మృతదేహం బోర్లా పడి ఉండటాన్ని పోలీసులు గుర్తించారు. మృతదేహా న్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

## గంజాయి స్వాధీనం

చింతూరు ,అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం మోతుగూడెం పోలీస్ స్టేషన్ వద్ద చింతూరు సిఐ గజేంద్ర కుమార్,ఎస్సై గోపాలరావు వాహనాలు తనిఖీ చేపడుతుండగా 800 కేజీల గంజాయిని పట్టుకోవడం జరిగింది .ఈ గంజాయికి సంబంధించిన వివరాలను చింతూరు ఏఎస్పీ రాహుల్ మీనా మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు .గంజాయిని తరలిస్తున్నట్టు పోలీసు అధికారులకు సమాచారం రావడం తో మోతుగూడెం పోలీస్ స్టేషన్ వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు.ఈ సమయంలో అటుగా వస్తున్న ఐచర్ వాహనాన్ని తనిఖీ చేయగా అందులో 550 కేజీల గంజాయిని గుర్తించారు. ఈ ఘటనలో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేయడం జరిగింది.అలాగే ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నట్లు తెలిపారు.మరో ఘటనలో కారులో తరలిస్తున్న 250 కేజీల గంజాయిని ఘటనలో పట్టుబడ్డ 800 కేజీల గంజాయి విలువ సుమారు 40 లక్షల రూపాయ లు ఉంటుందని ఏఎస్పీ రాహుల్ మీనా తెలిపారు.గంజాయి ని పట్టుకు న్న చింతూరు సిఐ గజేంద్ర కుమార్,ఎస్సై గోపాలరావు లను ఏఎస్పీ రాహుల్ మీనా అభినందించారు.

## దర్శిని హత్య కేసు నిందితుడు సురేష్ ఆత్మహత్య

అనకాపల్లి,అనకాపల్లి జిల్లా: రాంబిల్లి మండలం కొప్పుగుండుపాలెంలో తొమ్మిదో తరగతి విద్యార్థిని బద్ధి దర్శినిని దారుణంగా హత్య చేసిన కేసు లో నిందితుడు సురేష్ ఆత్మహత్య చేసుకున్నాడు. రాంబిల్లి మండలం కొప్పుగుండుపాలెం శివారులో సురేష్ మృతదేహం గుర్తించార. ఈనెల ఆరవ తేదీన శనివారం 9వ తరగతి విద్యార్థి ని దర్శినిని గొంతు కోసి చంపిన ప్రేమోన్మాది సురేష్, పాఠశాల నుంచి ఇంటికి వచ్చి స్నానం చేసి గదిలోకి వెళ్లిన దర్శినిని కత్తితో నరికి చంపా డు.అప్పటినుంచి నిందితుడి కోసం 14 పోలీసు బృందాలు రాష్ట్రవ్యాప్తంగా గాలింపు చర్యలు చేపట్టాయి.. ఇతని ఆచూకీ చెప్పిన వారికి 50 వేల రూపాయల నగదు బహుమతిని పోలీసు వారు ప్రకటించారు..ఈ నేపథ్యంలో బుధవారంసురేష్ మృతదేహం గ్రామ శివారులో కనిపిం చింది.. ఇతని మృతదేహం బాగా కుళ్ళిపోవడంతో ఇతను ఆత్మహత్య ఎలా చేసుకున్నది తెలియ రాలేదు.. అయితే ఒంటి మీద ఎటువంటి గాయాలు లేవని పోలీసులు చెబుతున్నారు..

## మళ్లీ రాజకీయాల్లోకి మాజీ ఎంపీ మురళీమోహన్




రాజమండ్రి, జూలై 11, టాలీవుడ్ సీనియర్ నటుడు, రాజమండ్రి మాజీ ఎంపీ మురళీమోహన్ మళ్లీ రాజకీయాల్లోకి రానున్నారా? మరోవైపు చంద్రబాబు నేతృత్వంలో ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడటంతో మురళీమోహన్ రాజకీయాలు చేసే ఛాన్స్ ఉందని ప్రచారం జరుగుతోంది. తన పొలిటికల్ రీఎంట్రీపై రాజమండ్రి మాజీ ఎంపీ మురళీమోహన్ స్పందించారు. ఏపీ సీఎం చంద్రబాబు తనను ఆహ్వానించిన మాట నిజమనేనని, అయితే మళ్లీ రాజకీయాల్లోకి వచ్చే ఆలోచన లేదన్నారు. రాజమండ్రికి వచ్చిన సందర్భంగా మురళీమోహన్ మాట్లాడుతూ.. రాజమండ్రి పార్లమెంటు నియోజకవర్గంలోని ఏడుగురు ఎమ్మెల్యేలను, రాజమండ్రి ఎంపీగా గెలుపొందిన దగ్గుబాటి పురంధేశ్వరిని అభినందించాలని వచ్చినట్లు తెలిపారు. తన హయాంలో ప్రారంభించిన ఫ్లైఓవర్, ఈఎస్ఐ ఆసుపత్రుల నిర్మాణాలను పరిశీలించినట్లు తెలిపారు. తన సొంత డబ్బులు ఖర్చు పెట్టుకుని రాజకీయాలు చేశానని, డబ్బులు ఎలా సంపాదించాలో తనకు తెలుసునని, అక్రమాలు చేయాల్సిన అవసరం లేదన్నారు. వైసీపీ నేత, మాజీ ఎంపీ మార్గాని భరత్ తన మీద చేసిన ఆరోపణల్ని మురళీమోహన్ ఖండించారు. తాను ఇసుక అమ్ముకున్నానంటూ మాజీ ఎంపీ భరత్ తనపై నిరాధార ఆరోపణలు చేశారంటూ మండిపడ్డారు. రాజమండ్రి ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు రాజకీయాల్లో రాణిస్తున్నారని, ఆయనకు తన మద్దతు ఉంటుందన్నారు. మోరంపూడి ఫ్లైఓవర్ ఫ్లైఓవర్ ఎవరు శంకుస్థాపన చేశారో మాజీ ఎంపీ మార్గాని భరత్ గుండె మీద చేయి వేసుకొని చెప్పాలన్నారు. ఈ ఈ విషయాన్ని ఆయన విజ్ఞతకే వదిలేస్తా అన్నారు. మార్గాని భరత్ ఇటీవల మీడియాతో మాట్లాడుతూ.. తన ప్రెస్ మీట్ ను లక్షల మంది చూస్తారని, ఆదిరెడ్డి వాసు మాట్లాడితే వేలల్లోనే చూస్తారంటూ చేసిన వ్యాఖ్యలపై ట్రోల్ చేశారు.మోరంపూడి ఫ్లైఓవర్ నిర్మాణానికి మాజీ ఎంపీ మురళీమోహన్ చాలా కృషి చేశారని రాజమండ్రి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసు అన్నారు. కానీ ఒకే నిర్మాణానికి రెండు శిలాఫలకాలు భారతదేశంలో ఎక్కడా చూడబోమని, ఏపీలో వైసీపీ పాలనతో అది సాధ్యమైందని ఎద్దేవా చేశారు. ఈ ఫ్లైఓవర్ నిర్మాణం కోసం వైసీపీ ఎంపీగా ఉన్న సమయంలో మార్గాని భరత్ ప్రత్యేకంగా చేసింది ఏమీ లేదన్నారు. ఒకవేళ మాజీ ఎంపీ మార్గాని భరత్ నిజంగా రాజమండ్రిని అభివృద్ధి చేసి ఉంటే అసెంబ్లీ ఎన్నికల్లో తనకు 70 వేల మెజారిటీ వచ్చేది కాదన్నారు. పెద్దలను గౌరవించడం నేర్చుకుంటే రాజకీయ ఉనికి ఉంటుందని మార్గాని భరత్‌కు టీడీపీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు హితవు పలికారు. రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి మాట్లాడుతూ.. హైవేలపై మరమ్మత్తులు త్వరలోనే ప్రారంభమవుతాయని తెలిపారు. మాజీ ఎంపీ మురళీమోహన్ సమయంలోనే మోరంపూడి ఫ్లైఓవర్ నిర్మాణాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. మోరంపూడి ఫ్లైఓవర్ నిర్మాణానికి కేంద్రం రూ. 100 కోట్లు నిధులు ఇస్తుందన్నారు. కేంద్రంలోని బీజేపీ హయాంలో రోజుకి 30 కిలోమీటర్ల హైవే రోడ్ల నిర్మాణం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, బలమైన ఆర్థిక శక్తిగా ఎదగాలంటే మౌలిక సదుపాయాలు కావాలన్నారు.

## ఏపీ కాంగ్రెస్ ఫ్యూచర్ లేనట్టేనా



విజయవాడ, జూలై 11, ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ గాడిన పడే పరిస్థితి కనిపించడం లేదు. దేశమంతా కాంగ్రెస్ కు అనుకూలత కనిపిస్తున్నప్పటికీ ఆంధ్రప్రదేశ్ లో మాత్రం అస్సలు కొరుకుడు పడటం లేదు. రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు కావస్తుంది. రాష్ట్ర విభజన జరిగిన మూడు ఎన్నికల్లో ఒక్క స్థానంలోనూ గెలవలేకపోయిందంటే ఆ పార్టీ పట్ల ప్రజలు ఎంత వ్యతిరేకత పెంచుకున్నారో ఇట్టే అర్థమవుతుంది. వరసగా మూడుసార్లు అనేక ప్రయోగాలు చేశారు. కానీ ఏ ప్రయోగం విజయవంతం కాలేదు. సరికదా కాంగ్రెస్ ను కలుపుకోవడానికి కూడా ప్రధాన పార్టీలు ఎవరూ ముందుకు రావడం లేదంటే ఆ పార్టీ పరిస్థితి చెప్పకనే తెలుస్తుంది. వైఎస్ షర్మిల రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకల పేరిట చేస్తున్న హడావిడికి ఎంత మాత్రం స్పందన వస్తుందన్నది చూడాలి. వైఎస్ షర్మిలను నమ్మి నేతలు ఎవరూ వస్తారన్నది ఇప్పటికీ మిలియన్ డాలర్ల ప్రశ్నే. ఆంధ్రప్రదేశ్ లో జాతీయ పార్టీలకు స్థానం లేదు. అయితే కేంద్రంలో అధికారంలో ఉండటంతో బీజేపీకి కొంత సానుకూలత ఉంది. ఇక్కడ ఏ పార్టీ పార్లమెంటు స్థానాలను గెలిచినా అన్నీ బీజేపీ ఖాతాలోనే గత పదేళ్ల నుంచిపడుతూ వస్తున్నాయి. అందుకే బీజేపీకి ప్రత్యేకంగా వచ్చే నష్టమేమీ లేదు. కానీ కాంగ్రెస్ కు అలా కాదు. ఇటు రాష్ట్రంలో బలంగా ఉన్న టీడీపీ కానీ, వైసీపీ కాని కాంగ్రెస్ ను కలుపుకుని పోవడానికి ఇష్టపడటం లేదు. మొన్నటి ఎన్నికల్లో కేవలం బలం లేని కమ్యునిస్టులు విధిలేని పరిస్తితుల్లో జత కట్టారు. రాష్ట్ర విభజన చేసిన పార్టీగా ఇప్పటికీ ప్రజలు కాంగ్రెస్ ను దూరం పెడుతున్నారన్న భయంతో దానిని దగ్గరకు కూడా రానివ్వడం లేదు. నిజానికి ఏపీలో జాతీయ పార్టీలకు స్థానం లేదు. కేవలం ప్రాంతీయ పార్టీలనే ప్రజలు ఆదరిస్తూ వస్తున్నారు. కాంగ్రెస్ నేతలు, క్యాడర్ గంపగుత్తగా వైసీపీ కి వెళ్లిపోయారు. కొద్దో గొప్పో నేతలున్నప్పటికీ వారు బయటకు వచ్చి పార్టీ బలోపేతానికి పనిచేసేవారు కారు.కాంగ్రెస్ మూడు ఎన్నికలకు ముందు అనేక ప్రయోగాలు చేసింది. తొలిసారి పీసీసీ చీఫ్ గా రఘువీరారెడ్డిని నియమించింది. 2014లో అప్పుడే రాష్ట్ర విభజన జరగడంతో ఆగ్రహించిన ప్రజలు ఆ పార్టీని దగ్గరకు కూడా రానివ్వలేదు. ఇక 2019 ఎన్నికలసమయంలో దళిత వర్గానికి చెందిన సాకే శైలజానాథ్ కు పార్టీ పగ్గాలు అప్పగించారు. అయితే అప్పుడు కూడా జనం ఆదరించలేదు. రెండుసార్లు శాసనసభలోకి కాంగ్రెస్ సభ్యులు కాలుమోపలేకపోయారు. జనం ఆగ్రహం ఇంకా తగ్గలేదని సర్దిచెప్పుకున్నారు.ఎన్నికలకు ముందు వైఎస్ రాజశేఖర్ రెడ్డి తనయ షర్మిలను పీ?సీ?సీ చీఫ్ గా నియమించి మరో ప్రయోగం చేశారు. అయితే ఎన్నికలకు ముందు కొంత ఊపు కనిపించినట్లు కనిపించింది కానీ ఫలితాలు మాత్రం కనపడలేదు. కనీసం కడప లాంటి చోట షర్మిల కూడా గెలవలేకపోయారు. ఇక ఎన్నికలకు ముందు వైసీపీ టిక్కెట్ దక్కని వారు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఎన్నికలు ముగిసినతర్వాత ఫలితాలను చూస్తే మూడు శాతం ఓట్లు మాత్రమే కాంగ్రెస్ కు రావడంతో ఇక వైసీపీ నుంచి కాంగ్రెస్ లోకి వచ్చే వాళ్లు కూడా ఎవరూ ఉండకపోవచ్చు. వైఎస్ షర్మిలది ఏపీలో కాంగ్రెస్ ఆఖరి ప్రయోగంగానే చెప్పుకోవాలి. అంతకు మించి మరొకరిని నియమించినా ప్రయోజనం ఉండదు. ఇక కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తప్ప ఏపీలో కాంగ్రెస్ కు మంచి రోజులు రావన్నది నిజం.

## టీడీపీ కార్యాలయంపై దాడి కేసు

### నిందితులను రిమాండ్ కు తరలింపు

గన్నవరం,గన్నవరం తెదేపా కార్యాలయంపై దాడి కేసులో నిందితులను పోలీసులు కోర్ట్ లో హాజరు పర్చారు. వైద్యపరీక్షల అనంతరం 15మంది నిందితులను కోర్ట్ కు తీసుకొచ్చారు. దాడి కేసులో సీసీ ఫుటేజ్, వీడియోల ఆధారంగా గుర్తించిన 93 మందిలో 15 మందిని అదుపులోకి తీసుకున్నారు. గన్నవరం జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ లో15 మంది నిందితులను ప్రవేశపెట్టారు. అర్ధరాత్రి ఒంటిగంట వరకు రిమాండ్ ను సివిల్ జడ్జి కోర్టు పరిశీలించారు. ఈనెల 24వ తారీఖు వరకు 14 రోజులు రిమాండ్ విధించారు. దాంతో నిందితులను నూజివీడు జైలుకు తరలించారు.

## పాలనలోనూ.. పవన్ మార్క్,,,



కాకినాడ, జూలై 11, సినిమాల్లో ట్రెండ్ సెట్ చేసే పవన్ కల్యాణ్.. పాలనా వ్యవహారాల్లోనూ ట్రెండ్ సెట్టర్‌గా నిలుస్తున్నారు. డిప్యూటీ సీఎంగా పిఠాపురం అభివృద్ధిపై దృష్టి పెట్టిన ఆయన.. నియోజకవర్గంలోని సమస్యలపై అధ్యయనం చేయిస్తున్నారు. అయితే.. పిఠాపురం మున్సిపాలిటీ సిబ్బంది పనితీరుపై సర్వే చేయిస్తూ సరికొత్త ట్రెండ్‌కు శ్రీకారం చుట్టారు. పిఠాపురం మున్సిపాలిటీలోని సమస్యలు, మౌలిక వసతులపై సర్వే అధికారులు అధ్యయనం చేస్తున్నారు. ఈక్రమంలో.. పిఠాపురంలో అనేక సమస్యలు గుర్తించి మున్సిపాలిటీ సిబ్బంది పనితీరుపై అసహనం వ్యక్తం చేశారు. ఇక.. పిఠాపురం నియోజవర్గాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేసేలా వేగంగా అడుగులు వేస్తున్నారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్. పిఠాపురం అభివృద్ధికి సంబంధించి అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. అటు.. పార్టీ నేతలు, కార్యకర్తలతో ప్రత్యేకంగా సమావేశమై.. పిఠాపురం సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. పిఠాపురంపై వరుసగా సమీక్షలు చేస్తూ అధికారులను ఉరుకులు, పరుగులు పెట్టిస్తున్నారు. ప్రజా సంక్షేమం విషయంలో రాజీ పడకుండా ముందుకు వెళ్తున్నారు. ప్రతి విషయాన్ని ప్రజలకు అర్థమయ్యేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఎప్పటికప్పుడు అధికారులను అప్రమత్తంగా చేస్తున్నారు. జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో కలెక్టర్ చేపట్టే ప్రజా సమస్యల పరిష్కార వేదిక లాంటి కార్యక్రమాన్ని కూడా నెలలో రెండు వారాలు పిఠాపురంలోనే ఏర్పాటు చేస్తున్నారు. మరోవైపు.. ప్లాస్టిక్ భూతంపై యుద్ధాన్ని ప్రకటించారు పవన్ కల్యాణ్. తాజాగా.. కాలుష్య నియంత్రణపై రివ్యూ చేసిన పవన్.. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించే విధంగా కార్యాచరణను రూపొందిస్తున్నట్లు ప్రకటించారు. సొంత నియోజకవర్గమైన పిఠాపురం నుంచే కార్యక్రమం ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ప్లాస్టిక్ వస్తువుల వినియోగం తగ్గించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఇలాంటి సమయంలోనే పిఠాపురం మున్సిపాలిటీ సిబ్బంది పనితీరుపై ప్రత్యేక అధికారుల బృందంతో పవన్‌కళ్యాణ్ సర్వే చేయిస్తుండడం హాట్‌టాపిక్‌గా మారింది.

## జెడ్పీ పీఠంపై గొట్టిపాటి గురి

ఒంగోలు, జూలై 11, ఉమ్మడి ప్రకాశం జిల్లా రాజకీయాలు మంచి జోరుమీద కనిపిస్తున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో పది నియోజకవర్గాల్లో విజయం సాధించిన టీడీపీ? జిల్లా పరిషత్‌లోనూ జెండా ఎగరేయాలని ప్లాన్ చేస్తోంది. జిల్లాలో 56 మండలాలు ఉంటే.. వైసీపీకి 55 మంది జడ్పీటీసీలు ఉన్నారు. మిగిలిన ఒక్కస్థానంపై కోర్టులో వివాదం కొనసాగుతోంది. అసలు ఒక్క సభ్యుడూ లేని జడ్పీని టీడీపీ కైవసం చేసుకుందామని ప్లాన్ చేయడమే రాజకీయంగా ఇంట్రస్టింగ్‌గా మారింది. ఒక్కరూ లేనిచోట టీడీపీ జెండా ఎలా ఎగురుతుందనేది ఉత్కంఠకు కారణమవుతోంది.ఉమ్మడి ప్రకాశం జిల్లా జడ్పీ చైర్‌పర్సన్‌గా ప్రస్తుతం బూచేపల్లి వెంకాయమ్మ వ్యవహరిస్తున్నారు. ఈమె దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి తల్లి. వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్‌కు సన్నిహితుడైన బూచేపల్లి 2019 ఎన్నికల్లో పోటీ చేయకపోవడంతో 2022లో జరిగిన ఎన్నికల్లో ఆయన తల్లికి జడ్పీ చైర్‌పర్సన్ కట్టబెట్టింది వైసీపీ. జడ్పీలో సంపూర్ణ బలం ఉండటంతో చైర్‌పర్సన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు వెంకాయమ్మ. ఇక అసెంబ్లీ ఎన్నికల వరకూ జడ్పీలో చక్రం తిప్పిన బూచేపల్లికి? రాష్ట్రంలో అధికారం మారడంతో పరిస్థితులు ప్రతికూలంగా మారాయి. అసెంబ్లీ ఎన్నికల్లో దర్శి నుంచి పోటీ చేసిన బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి స్వల్ప ఓట్లతో గెలిచారు. అది కూడా మంత్రి గొట్టిపాటి రవికుమార్ సోదరుడి కుమార్తె డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీపై గెలిచారు. జిల్లాలో పది చోట్ల గెలిచిన టీడీపీ, దర్శిలో ఓటమిని జీర్ణించుకోలేకపోతోంది. దీనికి ప్రతీకారంగా జడ్పీలో వైసీపీని గద్దె దించాలని ప్లాన్ చేస్తోంది. దర్శిలో ఓడిన గొట్టిపాటి లక్ష్మిని జడ్పీ చైర్‌పర్సన్ చేయాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ వ్యూహం రచిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.

## ఎమ్మెల్యే భూమా అఖిలప్రియను మర్యాద పూర్వకంగా కలిసిన ఫోటో గ్రాఫర్స్



ఆళ్ళగడ్డ ప్రతినిధి జులై 11 విభారె న్యూస్ :- ఆళ్లగడ్డ ఫోటోగ్రాఫర్స్ వీడియో గ్రాఫర్స్ యూనియన్ సభ్యులు గురువారం నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యే శ్రీమతి భూమా అఖిలప్రియను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం ఫోటోగ్రాఫర్స్ సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతోఆమె స్పందించి ఫోటోగ్రాఫర్స్ యొక్క సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా భూమా అఖిలప్రియ కూడా ఫోటోగ్రాఫర్స్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఫోటోగ్రాఫర్లు భాస్కర్, నాగేంద్ర,కిరణ్, సుబ్రహ్మణ్యం, మాలిక్, బాలాజీ స్టూడియో రమణ, షంషీర్, మాబు హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## వాసంతిని చంపిన దుండగులను కఠినంగా శిక్షించాలి


### ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూలై 11-నంద్యాల జిల్లా పగిడాల మండలం ముచ్చుమర్రి గ్రామం లో ఈనెల 7వ తేదీ ఆదివారం ఆడుకోవటానికని బయటికెళ్లిన 5వ తరగతి చదువుతున్న వాసంతి అనే 9 సంవత్సరాల అమ్మాయి ని అదే గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు తీసుకుని పోయి హత్యాచారం చేసి వారి తల్లిదండ్రులకు చెప్తారని భయంతో వాసంతిని హత్య చేసి పక్కనే ఉన్న కాలువలో వేయడం అమానుషము. దుర్మార్గమైన చర్య అని ఇంతటి దురాగతానికి పాల్పడిన యువకులను పోలీసు ప్రభుత్వ అధికారులు కఠినంగా శిక్షించాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఎన్ ఎఫ్ఐడబ్యూ జిల్లా సమితి ఆధ్వర్యంలో డిమాంతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ కార్యాలయంలోని ఏవో వెంకటేశ్వర్ల కు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో. ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా గౌరవ అధ్యక్షురాలు. డి .నారాయణమ్మ. ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు జి. లక్ష్మీదేవి. ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా. ఉపాధ్యక్షురాలు సుశీలమ్మ పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిర్ణయం కోసం ఎదురు చూపు

### మార్కెట్ యార్డు డిప్యూటీ డైరెక్టర్ కల్పన



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూలై 11-మ మార్కెట్ యార్డు కు సంబంధించిన షాపుల గడువు జూన్ 30 వతేదిన ముగించిందని ఉన్నతాధికారులు ఉత్తర్వులు కోసం ఎదురు చూస్తున్నామని మార్కెట్ డిప్యూటీ డైరెక్టర్ కల్పన పేర్కొన్నారు. గురువారం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వంలో వెలువడ్డ ఉత్తర్వులు ప్రస్తుత టిడిపి ప్రభుత్వం మార్కెట్ యార్డు కు సంబంధించి ఆర్థిక అభివృద్ధి కోసం త్వరలో మార్పులు చేర్పులు చేయనున్నట్లు తెలిసింది. మార్కెట్ యార్డు షాపులలో వ్యాపారం నిర్వహిస్తున్న శిల్ప సూపర్ మార్కెట్ మరియు ఇతర సంస్థల రెన్యువల్ జూన్ నెల 30 తేదీన ముగిసిందని ఉన్నతాధికారుల నుండి ఉత్తర్వులు వచ్చిన తర్వాత షాపుల బాడుగల విషయంలో నిర్ణయం ఉంటుందని ప్రస్తుతం చెల్లిస్తున్న బాడుగలకు అదనంగా వసూలు చేయడమా లేదా బహిరంగ వేలం ద్వారా బాడుగలు నిర్ణయించడం అనేది ఉన్నతాధికారుల నిర్ణయం పై ఆధారపడి ఉ ంటుందని తెలిపారు. మార్కెటింగ్ శాఖ ఇంజనీర్ల విభాగం ఇచ్చే నివేదికను బట్టి బాడుగ నిర్ణయిస్తామని ఆమె అన్నారు. గతంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ కు ఆర్థిక లావాదేవీలు సంబంధించి చెక్ పవర్ ఉండేది ఆ చెక్ పవర్ ప్రస్తుతం రద్దు చేశారు .ప్రతి రూపాయి మార్కెట్ యార్డ్ కు రావాలన్నా పోవాలన్న రాష్ట్రస్థాయి అధికారికే అధికారం ఉందని అన్నారు.

## పనిచేయని 435 ఈవీఎంలు బెంగళూరుకు తరలింపు :జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూలై 11-సార్వత్రిక ఎన్నికలకు కోసం వచ్చిన ఈవియంలలో పనిచేయని ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లను బెంగళూరుకు తరలిస్తున్నామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. గురువారం టెక్కే మార్కెట్ యార్డ్ లో భద్రపరిచిన ఈవీఎం గోడౌన్ ను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పనిచేయని ఈవీఎంలను పరిశీలించారు. జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ ఏ పద్మజ, ఆర్డీవో మల్లికార్జున్ రెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధులైన కాంగ్రెస్ తరపున రియాజ్ భాష, బిజెపి తరపున కె. చంద్రశేఖర్ రెడ్డి, టిడిపి తరపున శివరాంరెడ్డి, వైసిపి తరపున సాయిరాం రెడ్డి, సిపిఎం తరపున నరసింహ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలలో భాగంగా బెంగళూరు బెల్ కంపెనీ నుండి వచ్చిన ఈవీఎంలలో పనిచేయని ఈవీఎంలను బెంగళూరుకు తరలిస్తున్నట్లు ఆమె తెలిపారు. సాంకేతిక లోప కారణంగా పనిచేయని ఈవీఎంలు, రిజర్వ్ లో ఉన్న ఈవీఎంలు, ట్రైనింగ్లో డిఫెక్ట్ వచ్చిన ఈవీఎంలు, మాక్ పోల్ డిఫెక్ట్ వచ్చిన ఈవీఎంలు, కమీషనింగ్ లో డిఫెక్ట్ వచ్చిన ఈవీఎంలు, ఫస్ట్ లెవెల్ చెక్ లో పనిచేయని బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి ప్యాట్ లు మొత్తం కలిపి 435 ఈవీఎంలను గుర్తించామని వీటన్నింటినీ స్కాన్ చేసి ఈనెల 22 న బెల్ కంపెనీ, బెంగళూరుకు తరలిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి, డ్వామా పిడి రామచంద్రారెడ్డి, తాసిల్దార్ చంద్రశేఖర్, ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## తక్కువ ధరలకే కందిపప్పు, బియ్యం, పంపిణీకి శ్రీకారం

### జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య

కర్నూలు జూలై 11:- జిల్లాలో సరసమైన ధరలలో నాణ్యమైన కందిపప్పు, బియ్యాన్ని ప్రత్యేక కౌంటర్ల ద్వారా ఈరోజు నుండి విక్రయించడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య పేర్కొన్నారు. గురువారం స్థానిక సి క్యాంప్ సెంటర్ నందు గల రైతు బజార్ లో సరసమైన ధరలలో నాణ్యమైన సరుకుల ప్రత్యేక కౌంటర్ ను జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య ప్రారంభించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశానుసారం జిల్లాలోని 1, రైతు బజార్, సి క్యాంప్ సెంటర్,2, రైతు బజార్, వెంకటరమణ కాలనీ,3, రైతు బజార్, ఆదోని,4, మండి మార్కెట్, కర్నూల్ అర్బన్,5, మోర్ మార్కెట్, కర్నూలు,6, డి మార్ట్, కర్నూలు,7, స్పెన్సర్స్ కర్నూలు,8, జ్యోతి మాల్, కర్నూలు,9, రిలయన్స్, కర్నూలు,మొత్తము 9 సెంటర్లలో ఈరోజు నుండి విక్రయాలను ప్రారంభించడం జరిగిందని అన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కౌంటర్ల ద్వారా కొనుగోలు చేసే వినియోగదారులు ఆధార్ కార్డు మరియు రేషన్ కార్డు కూడా తీసుకొని రావాలని, ఒక్కొక్కరికి కేజీ కందిపప్పు, ఐదు కేజీల బియ్యం, ఇస్తారని జాయింట్ కలెక్టర్ తెలియజేశారు. ప్రస్తుతం మార్కెట్ లో 181 రూపాయల కందిపప్పును160 రూపాయలకు,55.85 రూపాయల (స్టీమ్డ్ బిపిటి సోనామసూర్ బియ్యం)ను 49 రూపాయలకు , 52.40 రూపాయల( పచ్చి బిపిటి సోనామసూర్ బియ్యం)ను 48 రూపాయలకు విక్రయించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమునకు సహకరించిన మిల్లర్లకు,మండిబజార్ వర్తకులకు సూపర్ బజార్ల వారికి ప్రభుత్వం




తరఫున జాయింట్ కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఆర్డీవో శేషిరెడ్డి, డి ఎస్ఓ కెవిఎస్ఎం ప్రసాద్, మార్కెటింగ్ ఎడి నారాయణమూర్తి,కల్లూరు తహసిల్దార్ మునివేలు, ఏఎస్ఓ రామాంజనేయులు, ఎస్టేట్ అధికారి హరీష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మరుగుదొడ్లు లేక ఇబ్బందులు పడుతున్న మహిళలు




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూలై 11-పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మరుగుదొడ్లు లేక మహిళలు చాలా ఇబ్బందులు పడుతున్నామని మున్సిపల్ మహిళా ఉద్యోగులు బాధ పడుతున్నారు . గత రెండు సంవత్సరాల క్రితం మున్సిపల్ మహిళా యూనియన్ నాయకులు మున్సిపల్ ఛైర్ పర్సన్ మాబున్నిసా కు. కమిషనర్ కు వినతిపత్రం సమర్పించామని తెలిపారు . కానీ ఇంతవరకు ఎలాంటి పురోగతి లేదని వారు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే మరుగుదొడ్లు. మంచినీటి సమస్య. అలాగే వెయిటింగ్ రూమ్ కల్పించాలని కోరారు. కార్యాలయం సిబ్బంది తోపాటు అనునిత్యం ప్రజలు వివిధ పనులపై కార్యాలయంకు వస్తూ వెళ్తుంటారని కార్యాలయం ఆవరణంలో మరుగుదొడ్లు త్రాగునీటి సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే పరిష్కరించాలని కోరారు.


## అయ్యలూరు మెట్ట వద్ద రెండు వాహనాలు ఢీ



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూలై 11-నంద్యాల అయ్యలూరు మెట్ట వద్ద గురు వారం రోడ్డు ప్రమాదం జరిగింది. బొలెరో వాహనం ఆటో ఢీ,ఆటో డ్రైవర్ సీతారాం సింగ్ ( 53 ) అక్కడికక్కడే మృతి చెందారు ,ఆటోలో ప్రయాణిస్తున్న ముగ్గురికి స్వల్ప గాయాలు ,గాయాలైన వారికి నంద్యాల సర్వజన ఆస్పత్రిలో చికిత్స,ఘటన స్థలానికి చేరుకొని విచారిస్తున్న పోలీసులు,కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు.

## గ్రంథాలయం వారోత్సవాలు సందర్భంగా జిల్లా సంస్థ కార్యదర్శి ఆకస్మిక తనిఖీ

నంబులపూలకుంట జులై 11 స్థానిక గ్రంథాలయాన్ని ఈరోజు శ్రీ సత్య సాయి జిల్లా గ్రంధాలయ సమస్త కార్యదర్శి పి రమ ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగినది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో 14 పంచాయతీలలో పన్ను వసూలు చేసే గ్రంథాలయానికి రావలసిన ఎనిమిది పర్సెంట్ చెస్ బకాయిలను విషయంపై ఎంపీ డీవోను ఈఓఆర్డినే కలిసి గ్రంథాలయ నిర్వహణకై అభివృద్ధి కొరకు మనకు పంచా యతీల నుండి చెస్ సకాలంలో తగు విధముగా పి రమా గారు తెలియజేశారు



## ఎంఈఓ 2 ల సమస్యల పరిష్కారానికి లోకేష్ హామీ



పెంటపాడు జులై 11 ఎంఈఓ-2 ల సమస్యలను పరిష్కరిస్తానని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారని, ఎంఈఓ-2 ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు టీవీ రామకృష్ణ పేర్కొన్నారు. బుధవారం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను మంగళగిరి ఆయన కార్యాలయం నందు, ఎంఈఓ-2 ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు టీవీ రామకృష్ణ కలిసి, సంఘం తరపున వారి సమస్యలైన ఎంఈఓ-2 సమాన జాబ్ చార్ట్, డి డి ఓ అధికారాలు, మండలంలో ఉన్న స్కూళ్లను సమానంగా పంచి పరిపాలన మెరుగుపరచాలని ప్రాతినిధ్యం చేయగా, మంత్రి సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చారని ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. గత జూన్ 23 నెలలో అప్పటి ప్రభుత్వం ఉమ్మడి సర్వీస్ రూల్స్ అమలు చేయలేదని పంచాయతీరాజ్ ఉపాధ్యాయులు, అమలు చేయరాదని ప్రభుత్వ ఉపాధ్యాయులు,న్యాయస్థానాలను ఆశ్రయించి ఎవరికి వారే అనుకూలంగా తీర్పులు పొందారు. ఈ సమస్య గత 20 సంవత్సరాలు పైబడి నలుగుతూ ఉందని,2023 జనవరిలో ప్రభుత్వ ఉపాధ్యాయుల కోర్టు ఉత్తర్వులు అమలు చేయలేదంటూ,హైకోర్టులో కంటెంప్ట్ వేసి అమలు చేసేలా ఉత్తర్వులు పొందారని, అప్పటి వైకాపా ప్రభుత్వం రెండు దశాబ్దాల సమస్య తమ ప్రభుత్వమే పరిష్కరించాం అని చెప్పుకోవడానికి, ఎంఈఓ-2 ల జీవో నెంబర్ 154 ఇచ్చి జూన్ 2023లో గ్రేడ్-2 హెచ్ఎం ల నుండి కన్వర్షన్ ద్వారా ఆ పోస్టులు నింపారన్నారు. ఏ ఉత్తర్వులలో కూడా ఎంఈఓ-1 ప్రభుత్వ ఉపాధ్యాయులకు అని, ఎంఈఓ-2 పంచాయతీరాజ్ ఉపాధ్యాయులకు అని లేకపోయినా, రాష్ట్ర అధికారులు ఎంఈఓ-1 ప్రభుత్వ ఉపాధ్యాయులకు అని, ఎంఈఓ-2 పంచాయతీరాజ్ ఉపాధ్యాయులకు అని, వ్యాఖ్యానించి మౌఖిక ఆదేశాలు ఇచ్చి సమస్యను జఠిలం చేశారన్నారు. ఇప్పుడు రాష్ట్రంలో మూడు ఎంఈఓ సంఘాలు ఏర్పడ్డాయని,మొదటిది అచ్చంగా ప్రభుత్వం ఉపాధ్యాయులుగా ప్రమోషన్ పొందిన వారు, రెండవది ఎంఈఓ-1 పోస్టుల్లో ఉన్న ప్రభుత్వ ఎంఈఓ లు మరియు పంచాయతీరాజ్ ఎంఈఓ లు, మూడవది అచ్చంగా పంచాయతీరాజ్ ఉపాధ్యాయులు ఎంఈఓ-2లు గా ఏర్పడ్డారన్నారు. ఎంఈఓ-2లకు జీవో నెంబర్ 154 ద్వారా ఇచ్చిన జాబ్ చాట్ లో ఎంఈఓ-1 కి, ఎంఈఓ-2లకు సమాన అధికారాలు ఇచ్చారని తెలిపారు. కొంతమంది సంఘ నాయకులు,అధికారులు కుమ్మక్కై జీవో నెంబర్ 89 ద్వారా ఎంఈఓ-2 లను ఉత్సవ విగ్రహాలుగా మార్చారని దుయ్యబట్టారు. దీనిపై ఎంఈఓ-2 సంఘం గా ఏర్పడి గత ఎనిమిది నెలలుగా అధికారులకు ప్రాతినిధ్యం చేస్తూ,అన్ని ఉపాధ్యాయ సంఘాల మద్దతు కూడగడుతూ, ప్రజా ప్రతినిధులను కలిసి, తమ సమస్యలపై మద్దతు సంపాదించి పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. ఈ విషయమై మంత్రి వద్ద తమ న్యాయమైన సమస్యలను 1. ఎంఈఓ-1,ఎంఈఓ- 2 లు ఇద్దరికీ సమాన అధికారాలు డిడిఓ పవర్ తో ఇవ్వాలని,2. ఎంఈఓ పేర్లు1,2, కాకుండా ఎంఈఓ అకాడమిక్,ఎంఈఓ అడ్మినిస్ట్రేషన్,గా మార్పు చేయాలని,3. ఎంఈఓ-1,ఎంఈఓ-2 లలో ఖాళీ ఏర్పడినప్పుడు మిగిలిన వారికి ఎఫ్ ఎ సి ఇవ్వాలని,4. మండలంలోని మొత్తం స్కూళ్లను ఇద్దరికీ సమానంగా పంచాలని,5. ఎంఈఓ-2 జీతభత్యాలు డిడిఓ గా సెల్ఫ్ డ్రాయింగ్ చేసుకునేలా ఉత్తర్వులు ఇవ్వాలని,6. మండల లాగిన్ ఎంఈఓ-2 కి కూడా ఇవ్వాలని,7. ప్రభుత్వ కార్యకలాపాలు అన్నింట ఇద్దరినీ భాగస్వామ్యులు చేయాలని,8. ఎంఈఓ-2 లకు ఆఫీసు రూములు,ఫర్నిచర్ కల్పించాలని,9. ఎం ఆర్ సి సిబ్బందికి సంబంధించి అన్నింటా ఎంఈఓ ల జాయింట్ సంతకాలు ఉండాలని,సంఘం రాష్ట్ర అధ్యక్షులు టీవీ రామకృష్ణ తమ సమస్యలను విద్యామంత్రి కి వినతి పత్రం ద్వారా సమర్పించారు. ఈ విషయమై విద్యాశాఖ మంత్రి లోకేష్ సానుకూలంగా స్పందించి తమ న్యాయమైన కోర్కెలను ను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190